# శంకరమంచి సత్యం స్మారక సంక్రాంతి కథల పోటీ



## ఒకే ఒక బహుమతి రు.1,116

అమరావతి కథల రచయిత కీర్తిశేషులు శంకరమంచి సత్యం స్మారకార్థం '88 సంక్రాంతికి కథల పోటీని నిర్వహించాలని సర్వశ్రీ పి. ధర్మారావు, స్మైల్, ముక్తేవి లక్ష్మణరావు, కోడూరి కాశీ, డాంబికేశ్వరరావు, డాక్టర్ వెల్చేరు నారాయణరావు, పురాణం ఇంకా పలువురు మిత్రులు ఇటీవల శంకరమంచి సత్యం సంస్మరణార్థం జరిగిన సంతాప సభలో నిర్ణయించారు.

నిబంధనలు

* ఈ కథల పోటీని 1988 సంక్రాంతి కథల పోటీగా నిర్వహిస్తారు.
* ఈ పోటీకి కథలు ఎవరైనా పంపవచ్చు, ఎన్నయినా పంపవచ్చు.
* కథ నిడివి వ్రాతలో 7-9 ఠావులకు మించరాదు.
* కాగితానికి ఒకే పక్కన రాయాలి.
* రచయిత/రచయిత్రి కలం పేరు ఉపయోగించినా తమ పూర్తి చిరునామా రచనతోపాటు పంపాలి.
* ఒకే ఒక్క బహుమతికి ఎంపికయిన్న రు.1116ల కథగాక మూడు (రు.116 చొప్పున) కన్సొలేషన్ బహుమతులు వుంటాయి. కథ అనువాదం కానీ, అనుసరణగానీ కాదని పేర్కొంటూ రచయిత/రచయిత్రి హామీ పత్రం రచనకు జతపరచాలి.
* పోటీకి పంపిన కథలు ఏ సందర్భంలోను త్రిప్పి పంపడం సాధ్యం కాదు. దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. కథల ఎంపికలో తుది నిర్ణయం సంపాదకునిదే.

**కథలు పంపడానికి ఆఖరు తేదీ డిసెంబర్ 31**

ఈ కథలపోటీకి న్యాయ నిర్ణేతలుగా సర్వశ్రీ స్మైల్, పెద్దిభొట్ల సుబ్బరామయ్య, ఇంద్రగంటి శ్రీకాంతశర్మలు వ్యవహరిస్తారు. కథలను 'శంకరమంచి సత్యం స్మారక సంక్రాంతి కథల పోటీ' అని కవరుపై స్పష్టంగా రాసి పంపాలి.

— ఎడిటర్

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక
పోస్ట్ బాక్స్ నెం. 712,
లబ్బీపేట, విజయవాడ- 520 010

---

గీత్‌మాల క్యాసెట్ గెలుచుకున్న
కాలమ్ దాటని కథ

రామారావుకు కొత్తగా పెళ్ళైంది. ఆ రోజు భార్యను సినిమాకు తీసుకెళ్దామని ఆఫీసు నుండి ఇంటికి త్వరగా వచ్చాడు. ఇద్దరూ తయారై ఇంటికి తాళం వేసి రోడ్డుమీదకు వచ్చారు. థియేటర్ దూరం కాబట్టి రిక్షాలో వెళదామని రిక్షాలో బయలుదేరారు. థియేటర్ దగ్గర దిగిన తరువాత రామారావు రూపాయిన్నర తీసి ఇవ్వ

# స్వభావం



బోయాడు రిక్షావాడికి. అవి తీసుకోకుండా "ఏందేమిటి సార్ అంత దూరాన్నుండి తీసుకు వస్తే రూపాయిన్నర ఇస్తున్నారు? రెండు రూపాయిలివ్వండి" అన్నాడు.

"ఏంటోయ్ ఎంత దూరం వుందని రెండు రూపాయిలు ఇవ్వాలి, రూపాయిన్నర కంటే వచ్చినా ఒక్క పైసా కూడా ఎక్కువ ఇవ్వను అన్నాడు రామారావు. ఆ డబ్బులు తీసుకుని రిక్షావాడు గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు.

టికెట్ కౌంటర్ దగ్గరకెళ్ళి బాల్కనీకి రెండివ్వమన్నాడు. టిక్కెట్లిచ్చి చిల్లర లేదు అర్థ రూపాయి వుంటే ఇవ్వండి రూపాయి ఇస్తాను అన్నాడు టిక్కెట్లు ఇచ్చే అతను.

"ఫరవాలేదు ఉండనివ్వు" అంటూ భార్య వైపు గొప్పగా చూశాడు రామారావు.

రిక్షా వాడికి అర్థ రూపాయి ఇవ్వటానికి నిరాకరించి, ఇక్కడ అర్థరూపాయి వదలిన భర్త స్వభావం అర్థంగాక ఆలోచిస్తూ అతని వెనకే నడిచింది ఆమె.

— మానసాని రవీంద్రరెడ్డి